SCR సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు 1

## స్టేట్ ఆఫ్ బీహార్
## వర్సెస్
## కృపా శంకర్ జైస్వాల్

1960
అక్టోబర్, 14

**(జె.ఎల్.కపూర్, పి.బి.గజేంద్ర గడ్కర్, కె.సుబ్బారావు మరియు కె.ఎన్.వాంచూ, న్యాయమూర్తులు)**

పారిశ్రామిక వివాదము – పరిష్కార చర్యలు – నమోదు చేయబడని కార్మిక సమాఖ్య – పరిష్కారముతో – యాజమాన్యాన్ని కట్టడి చేస్తుందా –సెక్షన్లు II(2), 12(6), 18(3)(a) మరియు (d) పారిశ్రామిక వివాదాల చట్టము, 1947 (14/1947)

మంకట ఆల్కహాల్ యాజమాన్యము మరియు దానియొక్క కార్మికుల రాజీ అధికారి ముందు ఒక పరిష్కారానికి వచ్చినారు. ఈ కార్మిక సమాఖ్య భారతీయ కార్మిక సమాఖ్య చట్టము ప్రకారము , పరిష్కారము కుదుర్చుకున్న తేదీనాడు నమోదు చేయబడలేదు. పరిష్కారముయొక్క షరతులు అమలు పరచబడనందున, ప్రతివాదియొక్క యాజమాన్యము మరియు ఆల్కహాలు పరిశ్రమ యొక్క నిర్వహణదారులపై అభియోగముతో విచారించి , వారిపై న్యాయమూర్తి దోషనిరూపణను నిర్ధారించాడు. ప్రతివాది అట్టి తీర్పును అప్పీలు చేసినందున , సెషన్సు న్యాయస్థానము కూడా న్యాయాధికారి యొక్క తీర్పును సమర్థించింది. ప్రతివాది పాట్నా హైకోర్టు నందు నివేదించిన అప్పీలునందు, హైకోర్టు క్రింది కోర్టుల యొక్క దోష నిర్ధారణ తీర్పును రద్దు చేసింది మరియు నిందితులు దోషులు కారని విడుదల చేసింది. హైకోర్టు నమోదు చేసుకున్న కార్మిక సమాఖ్య లేదని పరిష్కారణాధికారి అల్కాహాలు పరిశ్రమకు తనయొక్క సందర్శన గురించి సరియైన నోటీసు యివ్వలేదని 18-3-1954 యజమాన్యానికి మరియు కార్మికుల మధ్య సరియైన ఒప్పందము లేదని ; మరియు ఆలాగున భావించడము తప్పు అని , మరియు కొంతమంది కార్మికులు , అట్టి ఒప్పందమునందు సంతకము చేసినంత మాత్రమున అది అందరూ కార్మికులను కట్టడి చేయజాలదని పేర్కొంది.

తీర్పు:

ఒక పారిశ్రామిక వివాదమును ప్రవేశపెట్టుటకు అది నమోదు చేయబడిన కార్మిక సమాఖ్యనే అయివుండలేదనే అవశ్యకమైన నిబంధన ఏది లేదని మరియు ఆ పరిశ్రమ యందు గల కార్మికులందరి భాగస్వాములు కావలసిన పని లేదని పేర్కొంది. రాజీ పరిష్కారమునందు , ఆ

కార్యక్రమమునందు పరిష్కరించుకున్న విషయములు , సెక్షన్ 18(3)(a) మరియు ( d) యొక్క నిర్వచనమునకు అనుగుణంగా వుంటాయని ; అది నమోదు చేసుకొన్న కార్మిక సమాఖ్య కానప్పటికీ ; కొంతమంది కార్మికులే ఆ వివాదాన్ని లేవనెత్తినప్పటికీ , అది అందరూ కార్మికులను కట్టడి చేస్తుందని తెలిపినారు.

సెక్షన్ II(2) నోటీసు లేనంత మాత్రమున అది రాజీ పరిష్కార అధికారి యొక్క పరిధిపై ఎలాంటి ప్రభావము చూపించదని , మరియు పరిష్కార అధికారిని సందర్శించిన వ్యక్తి , ఆ సంస్థకు కొత్తవాడు కాదని అంచనా వేయడానికి సహకరిస్తుంది. రాజీ పరిష్కార అధికారి తనయొక్క నివేదికను 14 రోజులలోపల సమర్పించనట్లయితే అది సెక్షన్ 12(6) యొక్క ఉల్లంఘన అవుతుందని, అది తన విధి నిర్వహణకు భంగమైనదని, కానీ అది పరిష్కారమునందు ముగింపబడిన చర్యల న్యాయబద్ధతపై ఎలాంటి ప్రభావము చూపదని చట్టము యొక్క సెక్షన్ 20(2) సూచిస్తున్నది.

ఎక్కడైతే ఇరు పార్టీల మధ్య అన్ని సమస్యలు వివాదాలు పరిష్కరింపబడుతాయో , అప్పుడు ప్రజాహితం పేరుమీద ముగించిన అంశాలను తిరిగి పునరాలోచించాల్సిన అవసరము లేదు.

**న్యూస్ పేపర్స్ లిమిటెడ్ , అలహాబాద్ వర్సెస్ స్టేట్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ , ఉత్తర్ ప్రదేశ్ [(1960) 2 LLJ.37]** ను ప్రస్తావించడం జరిగింది.

**అంధేరి మరోల్ కుర్ల బస్ సర్వీసు v. స్టేట్ ఆఫ్ బాంబే AIR (1969) SC 841 మరియు స్టేట్ ఆఫ్ బీహార్ v. హీరాలాల్ కేజ్రి లాల్ (1960)I SCR 726,** ఆమోదించబడింది.

నేర విచారణ అప్పీలేట్ పరిధి: క్రిమినల్ అప్పీల్ నెం.83/1959.

అదనపు సెషన్స్ న్యాయమూర్తి , మొంఘ్యర్ గారి , క్రిమినల్ అప్పీల్ నెం.286/1956 తేదీ 3-3-1958 నందు పాట్నా హై కోర్టుయొక్క నేర పునర్విచారణ కేసు నెం.593 మరియు 594/1958 25-7-1958 నాడు ప్రకటించిన తీర్పును సవాలు చేస్తూ ఈ అప్పీలు మనవి చేయబడింది.

అప్పీలుదారు తరపు : ది.పి.సింగ్ మరియు ఆర్.హెచ్. దేబత్
ప్రతివాది తరపు : సి.పి.లాల్
ఈ న్యాయస్థానముయొక్క తీర్పు 14-10-1960 నాడు ప్రకటింపబడింది;

కపూర్ , న్యాయమూర్తి: పాట్నా హైకోర్టు నిర్దోషిగా విడుదల చేయమని ప్రకటించిన ఒక తీర్పు మరియు ఉత్తర్వును సవాలు చేస్తూ, రాజ్యాంగంనందలి ఆర్టికల్ 134(1) ప్రకారము జారీ చేయబడిన ధ్రువపత్రమును పురస్కరించుకొని, ఈ అప్పీలు నివేదించబడింది.

ప్రతివాది ఎవరైతే , మంకత ఆల్కహాల్ పరిశ్రమయొక్క నిర్వహకుడు మరియు యజమాని అయివున్నాడో, దానికి మరియు కార్మికులకు మధ్య కొన్ని వివాదాలు వున్నాయి. బనారసి చౌదరి లను వ్యక్తి తన తరపున మరియు ఆల్కహాలు పరిశ్రమ యొక్క కార్మికుల తరపున, 23-11-1953న తాను సంతకము చేసి ఒక దరఖాస్తును , తన తరపున మరియు , ఆల్కహాలు పరిశ్రమ యొక్క కార్మికుల తరపున సహాయ కార్మిక కమీషనరు , బగల్పూర్ వారికి సమర్పించినారు. ఈ దరఖాస్తునందు , కార్మికులు సూచించుటకు వీలుకాని కొన్ని యిబ్బందులను వివరించడము జరిగింది. దీనిపై రాజీ పరిష్కారానికై కొన్ని కార్యక్రమములు ఆరంభింపబడి , అందు 5-12-1953 నాడు ఒక ఒప్పందమునకు రాబడింది. దానిని హైకోర్టు "ఒక విధమైన ఒప్పందముగా" వర్ణించింది.

12-1-1954 నాడు ఆల్కహాల్ పరిశ్రమ యొక్క కార్మికులు , తను కార్మిక సమాఖ్యను , భారతీయ కార్మిక సమాఖ్య చట్టం ప్రకారము నమోదు చేయుటకు దరఖాస్తు చేసినారు ; అది 23-3-1954 నాడు మంకత ఆల్కహాల్ పరిశ్రమ కార్మిక పంచాయతీ" గా నమోదు చేయబడింది. తదుపరి ఆల్కహాల్ పరిశ్రమ మూసివేయబడి , కార్మికులను విధి నిర్వహణ నుండి తొలగించింది ; 19-2-1954 నాడు మంకత ఆల్కహాల్ పరిశ్రమ పంచాయతీయొక్క జనరల్ కార్యదర్శి , ఆనాటికి , అది నమోదు చేయబడనప్పటికీ కూడా జనరల్ కార్యదర్శి , ఆల్కహాల్ పరిశ్రమ కార్మిక సమాఖ్య గారు తేదీ 5-3-1954 నాడు ఈ క్రింది విధముగా , సహాయ కార్మిక కమీషనరుగార్కి ఒక దరఖాస్తు పంపినారు. ఆ దరఖాస్తునందు యజమాన్యముచే నూతనముగా ఉద్యోగములో నియమించిన వ్యక్తుల పేర్లు తెలిపినారు. కర్మాగారమును మూసివేసిన సమయమునందు ఉద్యోగమునందు తొలగించిన కార్మికులను, తిరిగి నియమిస్తూ వారి వేతనములు చెల్లించాలని , సహాయ కార్మిక కమీషనరుగారు , ఒక సారి పరిశ్రమను సందర్శించి అక్కడి పరిస్థితిని గమనించాలని మరియు కార్మికులను తిరిగి ఉద్యోగములలో నియమించాలని కోరినారు. ఈ దరఖాస్తుపై పేర్కొన్న ఆదేశము ఏమంటే "రేపు రాజీ సంప్రదింపులకొరకు యిరు పార్టీలను నా కార్యాలయమునకు పిలిపించినాను. విచారణ ఫలితంకోసం ఎదురుచూడాల్సివుంది."

తేదీ 18-3-1954 నాడు పాలకవర్గానికి మరియు కార్మికుల మధ్య ఒప్పందము కుదిరి , సెక్షన్ 4 యొక్క పారిశ్రామిక వివాదముల చట్టము , 1947 (14 వ చట్టము , 1947) [ఇక ముందు సంక్షిప్తముగా 'చట్టము' గా వ్యవహరిస్తాము] ప్రకారము రాజీపరిచిన అధికారి సంతకము చేసినాడు. ఇట్టి పత్రము పైన యజమాని మరియు పరిశ్రమ నిర్వాహకుడు , ఆల్కహాల్ పరిశ్రమ తరపున మరియు బనారసి చౌదరి , జనరల్ కార్యదర్శి కార్మిక పంచాయతీ తరపున , మరి ఆరుగురు , సభ్యులు , వీరు నిజానికి పంచాయతీ యొక్క కార్యనిర్వాహక వర్గము యొక్క సభ్యులుకూడా, సంతకాలు చేసినారు. ఈ పరిష్కారముయొక్క షరతులు ఈక్రింది విధంగా ఉన్నాయి.

1. "A" షెడ్యూల్ లో పేర్కొనబడిన కార్మికులందరిని , వారియొక్క ఉద్యోగమునందు , ఎలాంటి భగ్నత లేకుండా వారిని ఉద్యోగములందు తీసుకోవాలని అంగీకరించబడింది.
2. కర్మాగారము మూసివేసిన తరువాత , ఉద్యోగమునందు నియమించిన కొత్తవారినందరిని తొలగించాలి.
3. ఒక వేళ కర్మాగారమునందు పని మూడు దఫాలుగా ప్రారంభించినట్లయితే , అట్లు పెంపొందిన ఉద్యోగ అవకాశాలను , ఈ రోజునందు మిగిలిఉన్న ఉద్యోగులలో , ఎవరయితే ఆగస్టు 1953 మరియు సెప్టెంబరు 1953 నాడు ఉద్యోగములో పనిచేసినవారిని మాత్రమే సీనియారిటీ క్రమములో నియమించుకోవాలి.
4. శ్రీ బనారసి చౌదరి , బాల్మీకి సింగ్ , భాసో సింగ్ మరియు కత్తి సింగ్ అనువారలు మొంగీర్ న్యాయస్థానము నందు విచారణలో ఉన్న ఒక కేసులో నిందితులుగా ఉన్నారు. ఒకవేళ వారు ఆ కేసునందు న్యాయస్థానము చేత నేరస్తులు కాదని విడుదల చేయబడితే , వారికి ఉద్యోగము యిచ్చుటకు పాలకవర్గము అంగీకరించింది.
5. కార్మికులందరూ, వారు ఇంతకు ముందు పనిచేసిన రీతిలోనే శాశ్వత ప్రాతిపదికపై నియమిస్తారు. కర్మాగారము తెరువబడిన తరువాత వారిని తాత్కాలిక ప్రాతిపదికపై నియమింపబడిన ఉత్తర్వులు రద్దు చేయబడుతాయి.
6. బకాయిలు కర్మాగారము తెరిచిన తదుపరి , ఇప్పుడు అనుసరిస్తున్న ప్రతివారమునందు కాకుండా, ప్రతి మాసము ప్రకారము చెల్లిస్తారు.
7. కార్మికులచే ప్రస్తుతము లేవనెత్తిన యిబ్బందులు ఏవైతే 5-12-1953 నాడు ఒప్పందములో ముగింపబడినావో, అవి అన్నియు బెహర్ కార్మిక కమీషనరు , పాట్నా గారి చేత

పరిష్కరింపబడుతాయి, మరియు అట్టి పరిష్కారము యిరు పార్టీలకు ఆమోదయోగ్యము మరియు అది యిరు పార్టీలకు అంతిమమైనది.

8. కర్మాగారమునందు పని వెంటనే ప్రారంభించబడుతుంది.
9. కార్మికులందరికి చట్ట ప్రకారం పొందవలసిన అన్ని రకముల లాభాలు , అదనపు సౌకర్యాలు , ఆచారమును మరియు చట్ట ప్రకారము పొందవలసిన హామీలు నిరాటంకముగా కొనసాగిస్తారు.
10. కార్మికులు వారి కార్మిక సమాఖ్య కార్యక్రమములు నిర్వర్తించిన దానికి బలి చేయబడరు.

ఒప్పంద నియమాలను అనుసరించి పాత కార్మికులను తిరిగి పనిలోనికి తీసుకోలేదని , క్రొత్త కార్మికులను పనిలోనుండి తొలగించలేదన్నది మరియు ఒప్పంద నియమాలను అమలు పరుచలేదన్నది ప్రాసిక్యూషన్ వారి అభియోగము , తదుపరి , శ్రీ L.D. సింగ్, కార్మిక పర్యవేక్షకుడు , బీహార్ ప్రభుత్వము అనుమతి పొంది , ప్రతివాది మరియు రామ్ నారాయణ్ లాల్ , కర్మాగారము యొక్క నిర్వహకునిపై నేరవిచారణ చేయుటకు ఫిర్యాదు చేసినాడు. ఆ యిద్దరు ముద్దాయిలు కూడా దోషులుగా నిర్ధారింపబడి ఒక్కొక్కరికి రూ.150/– జరిమానా విధించబడినది , జరిమానా చెల్లించని పక్షములో వారు ఒక నెల సాధారణ జైలు శిక్ష అనుభవించవలసినదిగా ఆదేశించారు. ఇందు చట్ట పరిధిలో ఒక పారిశ్రామిక వివాదమున్నదని ; వారి మధ్య తేదీ 18–03–1954 నాడు జరిగిన న్యాయబద్ధమైన రాజీ పరిష్కారము కలదనియు మరియు ప్రతివాది పరిష్కార నియమాలను అమలు చేయుటయందు విఫలుడైనాడని గౌరవనీయ న్యాయాధికారి నిర్ణయించినాడు. ఈ ఆదేశమునకు విరుద్ధముగా సెషన్సు కోర్టునందు అప్పీలు దాఖలు చేయబడినది. మూడవ అదనపు సెషన్సు న్యాయమూర్తి ఈ అప్పీలును కొట్టివేసినాడు మరియు ఆయన గౌరవనీయ న్యాయాధికారి యొక్క విచారణలో నిర్ణయింపబడిన విషయాలను ధృవీకరించారు.

సెషన్సు జడ్జి గారి ఆదేశమునకు విరుద్ధముగా , ప్రతివాది హైకోర్టునందు అప్పీలు దాఖలు చేసినారు. అట్టి అప్పీలునందు హైకోర్టు ప్రతివాది దోషి అన్న నిర్ణయాన్ని కొట్టివేసి , ముద్దాయిని విడుదల చేసింది. హైకోర్టు , నమోదు కాబడిన కార్మిక సంఘము లేదనియు , ఒక అస్పష్టమైన సంఘము ఉన్నదనియు , పరిష్కార అధికారి కర్మాగారాన్ని సరియైన నోటీసు ఇవ్వకుండానే సందర్శించినాడని, అందువలన పరిష్కార అధికారి యొక్క నిర్ణయం తేదీ 18–3–1954 నాటిది ,

అధికారాతీతముగా ఉన్నదని; యజమాన్యానికి మరియు కార్మికులు ఎలాంటి ఒప్పందానికి రాలేదని ; మొత్తానికి కొంతమంది కార్మికులు పరిష్కారముపై సంతకాలు చేసినంతమాత్రాన , అది అందరిని కట్టడి చేస్తుందని భావించుట అర్ధరహితమైనదని తీర్మానించింది. 18-03-1954 నాటి రాజీ పరిష్కార అధికారియొక్క నిర్ణయము /పరిష్కారములో తీవ్రమైన లోపం ఉన్నట్టుగా కనబడుతున్నది. కాబట్టి ఆ పరిష్కారము , పరిష్కారమే కాదన్న కారణంగా , ఏదైతే ప్రతివాదిని కట్టడి చేస్తుందన్న విషయం సరియైనది కాదన్న కారణంగా ఈ దోష స్థాపనాన్ని రద్దు చేయడమైనది.

ఏదేని ఒక వివాదాన్ని , పారిశ్రామిక వివాదంగా నిర్ధారించుటకు , అది ఒక నమోదు కాబడిన సమాఖ్య ద్వారా ప్రవేశపెట్టాలని లేదా ఒక పారిశ్రామికవేత్త , ఆ సంస్థయొక్క కార్మికులందరూ దానికి భాగస్వాములు కావాలన్నది తప్పు అభిప్రాయము అవుతుంది. ప్రస్తుత వ్యాజ్యములో చెప్పినట్లుగా, ఒక వివాదము నమోదు పొందని సమాఖ్య ద్వారా ప్రవేశపెట్టినప్పటికి అది పారిశ్రామిక వివాదంగా మారుతుంది. అట్టి వివాదము కొంతమంది కార్మికుల ద్వారా ప్రవేశపెట్టబడినప్పటికి కూడా అది రెండు విధాలా శాసనములోని సెక్షన్ 18(3)(a) మరియు ( d) యొక్క పరిధిలోకి వస్తుంది. న్యూస్ పేపర్స్ లిమిటెడ్ , అలహాబాద్ వర్సెస్ ది స్టేట్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్, ఉత్తర్ ప్రదేశ్ [1960] 2 L.L.J. 37 at 38] తీర్పును గమనించండి. మార్చి 18, 1954 నాటి పరిష్కారము, రాజీ ప్రక్రియ సమయమునందు ముగించబడి సమాఖ్య నమోదు కానప్పటికీ , అది సమాఖ్యయొక్క జనరల్ సెక్రటరీ మరియు పాలక వర్గ సభ్యులచే సంతకము చేయబడింది. కాబట్టి , మార్చి 18, 1954 నాటి పరిష్కారము , అది పరిష్కారమే కాదు , మరియు అది ఇరువర్గాలను కట్టడి చేయజాలన్న విషయానికి మా ఆమోదము తెలుపలేము.

సెక్షన్ 11(2) యొక్క పరిధి మరియు దానియొక్క ప్రభావమును గూర్చి మాముందు లేవనెత్తి వాదించినారు. రాజీ పక్రియ కొనసాగించే అధికారి, తాను మార్చి, 18, 1954 ఆల్కహాల్ పరిశ్రమను దర్శించే విషయాన్ని గురించి ముందుగా సహేతుకమైన నోటీసు జారీ చేయనందువల్ల , అది న్యాయబద్ధమైన పరిష్కారము కాదని , ఫలితంగా అది దాని యొక్క భాగస్వాములను కట్టడి చేయజాలదని, అందువలన , అట్టి పరిష్కారము భంగపరుపబడిందని దాని ఫలితంగా , అది శాసనముయొక్క సెక్షన్ 29 ప్రకారము దండనకు అర్హమైనది కాదని వాదించబడింది. సెక్షన్ 11(2) ఈవిధంగా నిర్వచిస్తుంది.

ఒక రాజీ అధికారి కానీ ; బోర్డు గాని కోర్టుయొక్క సభ్యుడు కానీ పారిశ్రామిక న్యాయస్థానము యొక్క అధ్యక్షత వహించే అధికారి కానీ , జాతీయ న్యాయస్థానము యొక్క అధికారికానీ , ఒక పారిశ్రామిక వివాదము ఉన్నట్లుగా గ్రహించి , దానిగురించి విచారించుటకొరకు , ఆ సంస్థకు , సహేతుకమైన నోటీసు అందచేసిన అనంతరము , ఆ వివాదమునకు చెందిన సంస్థయందు ప్రవేశించాలి.

సెక్షన్ 11 రాజీ అధికారులయొక్క అధికారాలు మరియు పద్ధతుల గురించి వ్యవహరిస్తుంది. సబ్ సెక్షన్ (2) వివాదాస్పదమైన సంస్థ యొక్క ఆక్రమిత ప్రాంతాలలోనికి , సహేతుకమైన నోటీసు జారీ చేసిన అనంతరము వచ్చే అధికారాన్ని యిస్తుంది. ఈ నోటీసు జారీ చేసిన తర్వాత , ప్రస్తుత పారిశ్రామిక వివాదాన్ని గురించి మరియి ఏదైనా రాబోయే ఊహించిన పారిశ్రామిక వివాదాన్ని గురించిగాని సంస్థను పూర్తిగా అంచనా వేయుటకు , పరిష్కార విచారణాధికారి సంస్థను సందర్శిస్తున్నాడని, మరియు అతను పూర్తిగా కొత్తవాడు కాదని , మరియు ఈ చట్టానికి సంబంధించిన వ్యక్తులకు సంబంధించిన నాడు తెలియపరుస్తుంది. కాబట్టి సెక్షన్ 11(2) ప్రకారము నోటీసు యివ్వనంత మాత్రమున, అట్టి చర్య, రాజీ పరిష్కార అధికారి యొక్క అధికారాన్ని గాని ఆయన యొక్క అధికార పరిధిని గాని ఎట్టి ప్రభావితం చేయదు.

ఇట్లు సయోధ్య చేయు అధికారి యొక్క విధులను సెక్షన్ 12 నిర్వచిస్తుంది. సబ్ సెక్షన్ 1 సయోధ్యాధికారి ఒక ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన , సయోధ్య కార్యక్రమము నిర్వహించునప్పుడు, అట్టి పరిష్కారము చేయు అధికారాన్నిస్తుంది మరియు కార్యక్రమము జరుపు సెక్షన్ 22 ప్రకారము నోటీసు జారీ చేయుట అతని తప్పనిసరి విధియై ఉన్నది , మిగతా సందర్భములలో, అతను పద్ధతి ప్రకారము పరిష్కార కార్యక్రమములు నిర్వర్తించవచ్చు. సబ్ సెక్షన్(2) ప్రకారము తను ఎలాంటి ఆలస్యం లేకుండా ఈ వివాదానికి సంబంధించిన అన్ని విషయాలకు సంబంధించి , వాటి యోగ్యతను ప్రభావితం కాకుండా దర్యాప్తు చేయాలి. యిట్టి విషయాలను అతను తనకు తోచిన విధంగా స్నేహపూర్వక వాతావరణంలో ఇరు పక్షాలను ఒప్పించి ఒక పరిష్కారానికి వచ్చేలాగున వ్యవహరించాలి. సబ్ సెక్షన్ (3) ప్రకారము ఏ వివాదానికి ఒక పరిష్కారము వచ్చినట్లయితే, దానిగురించి ఒక నివేదికను సంబంధిత ప్రభుత్వానికి పంపాలి. ఒక వేళ పరిష్కారానికి పార్టీలు రానట్లయితేకూడా ఈ సబ్ సెక్షన్ (4) ప్రకారము ప్రభుత్వానికి నివేదికను పంపాలని ఈ సెక్షను చెప్తుతుంది ; వివాదము పరిష్కారానికి సందర్భములో , నివేదిక వచ్చినప్పుడు

ఎలాంటి చర్యలు తీసుకోవాలో అన్న అధికారాన్ని సబ్ సెక్షన్ (5) సూచిస్తుంది ; సబ్ సెక్షన్ (6) దేనిమీదనైతే ఆధారపడ్డారో అది ఈ క్రింది విధంగా సమకూరుస్తుంది:

సెక్షన్ 12(6) పరిష్కార కార్యక్రమాలు మొదలుపెట్టిన రోజు నుండి పదునాలుగు రోజ్లలోగానీ, కానీ సంబంధిత ప్రభుత్వం నిర్ణయించినట్లుగా వీలైనంత తొందరగా ఒక నివేదికను సమర్పించాలి.

ఇరుపక్షలవారు వ్రాతపూర్వకంగా సమ్మతించిన పక్షంలో ఇట్టి నివేదికను పంపుటకు నిర్ణయించిన సమయాన్ని పెంచుకోవ డానికి అవకాశం ఉంది.

పరిష్కార సంప్రదింపుల యొక్క నివేదికను పదునాలుగు రోజులలో ప్రభుత్వానికి పంపనందువల్ల, అచ్చట నిర్ణయానికి వచ్చిన పరిష్కారము చెల్లదనియు మరియు అట్టి పరిష్కారము అందులోని కక్షిదారులను కట్టడి చేయదని వాదించినారు. సెక్షన్ 12(6) యొక్క ఉల్లంఘన అనునది రాజీ పరిష్కార అధికారి యొక్క ఉద్యోగ విధి నిర్వహణ భంగము అవుతుంది కానీ , పరిష్కార పద్ధతి ప్రకారము ముగిసిన కార్యవర్తనములయొక్క చట్టబద్ధతపై ఎట్లాంటి ప్రభావమును చూపించవు. ఈ న్యాయస్థానముచే యిదేవిధమైన తీర్పు **అంధేరి మరోల్ కుర్ల బస్ సర్వీసు వర్సెస్ ది స్టేట్ ఆఫ్ బొంబే [1959] Supp.2 S.C.R.734** నందు కూడా ప్రకటించబడింది. కాబట్టి మార్చి , 18 , 1954 న కుదిరిన పరిష్కారము న్యాయబద్ధమైనది కాదని చెప్పలేము మరియు దానియొక్క ఉల్లంఘన సెక్షన్ 29 ప్రకారము శిక్షార్హమైన నియమాలను ఆకర్షించదని చెప్పలేము.

ఈ కేసునందు న్యాయాధికారి నిర్ణయము తరువాత , ఈ క్రింద సూచించిన విధంగా అక్టోబర్ 6, 1956 నాడు ఒక క్రొత్త పరిష్కారము చేసుకున్నారు.

అక్టోబరు 6 , 1956 నాడు పాట్నా యందు నూతన పరిష్కారము చేసుకొనుట జరిగింది. ఈ పరిష్కారము ద్వారా అనిశ్చితముగా ఉన్న అన్ని యిబ్బందులు మరియు కార్మికులయొక్క కోరికలు తదితరములు అన్నియు పరిష్కరింపబడినవి.

దీని ఫలితముగా , దీని రాజీపత్రము వెంట జతపరుపబడిన అపెండిక్స్ " A" లో పేర్లు చూపబడిన 25 మంది కార్మికులు ఎవరైతే ఉద్యోగమునుండి తొలగింపబడినారో , వారు అక్టోబర్ 8 , 1956 నుండి పునర్నియమింపబడినారు. ఉద్యోగమునుండి తొలగించబడిన మిగతా

కార్మికులకు సంబంధించిన హక్కును ఉపసంహరించబడినది. ఇట్టి పరిష్కారము , పారిశ్రామిక ట్రిబ్యునల్ వారి 10-10-1956 నాటి ఆజ్ఞాపనల ద్వారా ఆమోదించబడింది. ఇది ఇరువర్గాల మధ్యనగల వివాదాలు అన్నియు పరిష్కరింపబడ్డాయని మరియి కార్మికులందరూ ఉద్యోగాలల్లో పునర్నియమింపబడ్డారని సూచిస్తున్నది. దీని దృష్ట్యా **స్టేట్ ఆఫ్ బీహార్ వర్సెస్ హీరాలాల్ కేజ్రీలాల్ [1960] 1 S.C.R.726, 736** కేసులో , న్యాయమూర్తి సుబ్బారావుగారి మాటలు 'ముగింపబడిన విషయాలని ప్రజాప్రయోజనాల కొరకు పునరుజ్జీవింపచేయవలసిన అవసరము లేదు'' గుర్తుకు తెస్తాయి. కావున ఆర్టికల్ 136 ప్రకారము హైకోర్టు యొక్క ఆదేశములలోనికి మేము జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని భావిస్తున్నాము.

కాబట్టి ఈ అప్పీలు కొట్టివేయబడినది.

అప్పీలు కొట్టివేయబడినది.